# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 29 నవంబరు, 2025 | పేజీలు : 08


## సమస్యల వలయంలో సికెఎం ఆసుపత్రి



2 లో

# సజావుగా నామినేషన్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రావుల్ శర్మ



**ప్రజాపక్షం/రేగొండ :** అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా, పారధర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం రేగొండ మండలంలోని రేగొండ, గూడేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రావుల్ శర్మ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంగం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని అన్నారు. నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ పత్రాలపై క్రమ సంఖ్య, తేదీ, సమయం వ్రాయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు రవికుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



### వరదల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు

# ప్రభుత్వం అండ

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,

**ప్రజాపక్షం/హనుమకొండ :** నవంబర్ నెలలో వచ్చిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలలో భాగంగా శుక్రవారం హనుమకొండ, కాజీపేట మండలలో సంబదించిన వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన రేషన్ ని శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. రెండు మండలాలకు గాను మొత్తం 57 వ డివిజన్ వాజ్ పేయ్ కాలనీలో, 49 డివిజన్ లోటస్ కాలనీల్లో పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో నగరంలో చాలా చోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను తరువాయి 2లో

# బిసిలకు నమ్మకద్రోహం

### బిసిలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిసి జెఎసి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** సందర్భంగా హన్మకొండ కాకతీయ యూ నివర్సిటీ లోని పూలే దంపతుల విగ్రహాలకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్ద కాలం క్రితమే మహాత్మా జ్యోతి రావ్ పూలే వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యగ, రాజకీయ రంగాలలో సమాన వాటా రావాలని కలలు కన్నారు, వారి ఆశయాలకు అనుకూలంగా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు మేంమెంతో... మాకు అంత వాటా ఇవ్వాలని పోరాడుతున్న బీసీలకు, ఈ అగ్రవర్ణలకు చెందిన పార్టీలు కనీసం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను కల్పించకుండ, కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయకుండా గతంలో ఉన్న 23 శాతం బీసీ రిజర్వేషన్లను 17 శాతానికి కుదించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి పార్టీకి, రిజర్వేషన్లను కల్పించకుండా సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తూ, రెడ్ల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పే విధంగా బీసీల పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచాలని, డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలను 243 మంది ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులచే పార్లమెంట్ ను స్తంభింపచేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఒప్పించాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ఆ రెండు పార్టీల ద్వంద వైఖరిని ఎండగడదామని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి, తమ్మెలా శోభరాణి, భీమగాని యాదగిరి, కాసగాని అశోక్ గౌడ్, సమ్మయ్య, బక్కి



## నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయితి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో మొదటి విడుత జరిగే గ్రామ పంచాయితి ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయితి ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సంబంధించిన ఏర్పాట్లను వారు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నామినేషన్ ప్రక్రియను సిబ్బంది పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని సిబ్బంది వారు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నిడిగొండ జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సైతం అధికారులు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, గ్రామ పంచాయితి కార్యదర్శి బాలకిషన్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో సికెఎం ఆసుపత్రి

### ఎఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి సంధ్య




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పేద మధ్య తరగతి ప్రజల కోసం నిర్మించిన సికెఎం ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయని, సౌకర్యాల లేమితో, గర్భిణీ స్త్రీలు నానా అవస్థలు పడుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య బృందం సికెం ఆసుపత్రిని సందర్శించి గర్భిణీలు, బాలింతలు దగ్గరికి వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్యలు మాట్లాడుతూ సికెఎం ఆసుపత్రి 60 పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినప్పటికి సదుపాయాలు, వసతులలో మెరుగైన నిర్వహణ లేదని రోజుకు 300 నుండి 400 మంది ఓపి పేషంట్స్ వస్తున్నారని అలాగే 20 నుండి 30 డెలివరీలు జరుగుతున్నాయని కానీ సిబ్బంది కొరత సేవల స్థాయి తగ్గిపోవడంతో రోగుల సంరక్షణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సికెఎం ఆసుపత్రిలో సుమారు 26 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫలితంగా గర్భిణీలు వైద్య పరీక్షలు ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ కోసం ఆసుపత్రిలో సదుపాయాలు లేకపోవడంతో వారు ప్రయివేట్ డయాగ్నోస్టిక్స్‌కు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని పెంచుతుందని వారు అన్నారు. అంతే కాదు సికెఎం ఆసుపత్రిలో రోగుల నుండి సిబ్బంది డబ్బులు బాగా వసూలు చేస్తున్నారని డెలివరి అయిన పేషెంట్‌ని బెడ్ మీదకు షిఫ్ట్ చేయాలంటే 500 రూపాయలు, పాప లేక బాబుని శుభ్రం చేయాలంటే రూ.1000 చొప్పున అడుగడుగున డబ్బులు వసూలు చేస్తున్నారని పేషంట్స్, పేరెంట్స్ చెబుతున్నారని, ఆసుపత్రిలో ఈ ఆర్థిక దోపిడిని అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సికెఎం ఆసుపత్రి పైన దృష్టి పెట్టాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు రేడియాలజి, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు, శానిటేషన్ పని వర్కర్లను వెంటనే భర్తీ చేయాలని ఆసుపత్రిలో వసతి వర్కర్లను వెంటనే భర్తీ చేయాలని ఆసుపత్రిలో వసతి లోపాలు తీర్చేందుకు తగిన నిధులు కేటాయించాలని, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళాల్సి వస్తున్న పేద మధ్య తరగతి గర్భిణీల కుటుంబాల కో సం ఉచిత లేదా తక్కువ చార్జీల సేవల పథకం అమల్లోకి తేవాలని, ఆసుపత్రి నిర్వహణలో పేషంట్ ఫస్ట్ విధానం, పారదర్శకత బాధ్యత వహించే ప్రమాణాల ను అమలు చేయాలని, ఒక సమగ్ర సమీక్ష, పైలెట్ కమిటీ నియమించి ఆసుపత్రులను వాస్తవ పరిస్థితుల ను పరిశీలించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్యగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సభ్యురాలు ఈక యమున, పెండ్యాల లలిత, బెల్లంపల్లి భారతి, పల్లెపు మంజుల, జక్కుల కోమల, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిసిలకు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిందని బిఆర్‌ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జీ నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని చిన్నగురిజాల గ్రామంలోఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం లో బిసిలకు రిజర్వేషన్ 24 శాతం కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహించగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ 17 శాతానికి తగ్గించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు మోటూరి రవి, గడ్డం కొము రయ్య, బండారి రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం సుజాత రాజు, పోతూ శంకర్, గ్రామ పార్టీ కన్వీనర్ చిప్ప ప్రశాంత్, మండల యూత్ సహాయ కార్యదర్శి చిప్ప అఖిల్, పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిసి వెల్ఫేర్ కమిషనర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం బిసి వెల్ఫేర్ కమిషనర్, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బి బాలమాయదేవి ఐఏఎస్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఐఏఎస్ బాల మాయదేవికి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్‌రావు, ఓరుగంటి పూర్ణచందర్, ఆలయ ఈవో రామల సునిత, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలమాయదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు దేవాలయ మహామండపంలో అమ్మవారి స్థల పురాణం వివరించి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ఈవో రామల సునీత ప్రసాదాలు అందజేశారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కుమారస్వామి,హన్మకొండ శ్రీధర్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహాత్మజ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలనీ సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్‌లు అన్నారు. సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన ఎన్నో హక్కులను నేటి పాలకులు మెజార్టీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, బిట్ర స్వప్న ,ఉదయగిరి నాగమణి, సరిత, యాక లక్ష్మి , సంతోష్, రవి, ఎడ్ల శివ కుమార్, ఐటిపాముల వెంకన్న, వీరన్న, ప్రశాంత్, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు



**ప్రజాపక్షం/ వరంగల్ :** విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు అన్నారు. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్, జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఐఎంఎ బిల్డింగ్ హాల్ వేదికగా జనవిజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా నిర్వహించారు. ప్రారంభ సమావేశం జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.ఎం జయుడు, గౌరవ అధ్యక్షులు పెండం భాస్కర్, ప్రధానకార్యదర్శి గుగులోతు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిచగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు, ఎన్‌ఐటి ప్రొఫెసర్ హరిప్రసాద్‌లు హాజరై ప్రసంగించారు. విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమాజంలో వైరస్ లా పెరుగుతున్నా చెడును తుంచివేసే ఆంటీ వైరస్ లా విద్యార్థులు సైన్స్ వైపు నిలబడాలన్నారు. ఈకార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రఘుపతిరెడ్డి, నర్సంపేట మండల విద్యాశాఖాధికారి కొర్ర సారయ్య,రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఏరియా హాస్పిటల్ డాక్టర్ ఉదయసింగ్, మండలాల కన్వీనర్లు పాల కుమారస్వామి, రాయపర్తి కన్వీనర్ కరుణాకర్, నర్సంపేట కన్వీనర్ నవీన్ కుమార్, ఖానాపురం కన్వీనర్ కళ్యాణ్, నల్లవెల్లి జిల్లా కార్యదర్శి కీర్యా, గీసుకొండ మండల కన్వీనర్ నీలాద్రి, చెన్నారావుపేట కన్వీనర్ అనిల్ కుమార్, లింగమూర్తి, రిసోర్స్ పర్సన్ కిష్టయ్య,రాము, వీరన్న గైడ్ టీచర్స్,200 మంది విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి



**ప్రజా పక్షం/రాయపర్తి:** దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దైవారాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు మండల వ్యాప్తంగా నామినేషన్స్

### రెండో రోజు సర్పంచ్‌లు 60 వార్డు సభ్యులు 77



**ప్రజాపక్షం /గూడూరు:** మహబూబాబాద్‌జిల్లా గూడూరు మండల వ్యాప్తంగా రెండో రోజు శుక్రవారం సర్పంచ్ స్థానికీ 60 వార్డు సభ్యులు 77 నామినేషన్స్ వేయడం జరిగింది అదేవిధంగా గూడూరు మండల కేంద్రంలోని గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్‌గా నూనవత్ అనిత రమేష్‌నాయక్ నామినేషన్ దాఖలు చేశారు, గూడూరు మండల వ్యాప్తంగా నామినేషన్ దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి సత్యనారాయణ తెలిపారు.

## పూలే ఆశయాలను సాధించాలంటే బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలి

### బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి



**ప్రజాపక్షం/ నర్సంపేట (నల్లబెల్లి) :** అగ్రవర్ణ బ్రాహ్మణీయ సమాజంలోని అంటరానితనం,వివక్ష, అధిక వడ్డీ, దోపిడికీ వ్యతిరేకంగా, పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలంటే ఎస్సీ ఎస్టీ బిసిలు అధికారంలోకి రావడమేననీ బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ సమాజంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నిర్మించిన మనువాద బ్రాహ్మణీయ ఆధిపత్య శక్తులు వందల ఏండ్లుగా అస్పృశ్యులుగా, అంటరాని వారిగా గుడికి బడికి, భూమికి దూరంగా నెట్టేసిన శూద్రుల హక్కుల కోసం జ్యోతి రావు పూలే దంపతులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరికి కోర్నేలు, బొట్ల ప్రతాప్, నాగెల్లి ప్రకాష్, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, కన్కం ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కొండి అశోక్, పాడేటి కిషోర్ సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## వరదల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

మరుసటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబధిత మంత్రులు, అధికారులు పర్యటన చేసి జరిగిన నష్టాన్ని అంచనావేసి వరద సహాయం కింద రూ. 15000 ప్రకటించారని గుర్తు చేశారు.బాధిత కుటుంబాలకు చెందిన బ్యాంకు ఖాతాల నెంబర్లు తప్పుగా ఇవ్వడం కారణంగా ఆలస్యం అయిందని ఒక్కొక్కటిగా బ్యాంకు ఖాతాలో నగదు బదిలీ సోమవారం నాటికి పూర్తి అవుతుందని తెలిపారు .2 440 మందికి నష్ట పరిహారంగా రూ.3.76 కోట్లు రూపాయలను 5 04 క్వింటాళ్ల రేషన్ బియ్యం అందించామని తెలిపారు.గతంలో వరదలు వస్తే పోటోలకు పోజు ఇచ్చిన పరిస్థితులే తప్ప ఒక్క రూపాయి అందించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పూలే చిత్రపటానికి,విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే, కుడా చైర్మన్

భా పూలే వర్ధంతి పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ములుగు రోడ్డులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన స భ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పూలే చూపిన సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల మార్గం నేటికీ సమకాలీనమేనని చెప్పారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# బావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన జ్యోతిరావు పూలే

## బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పోరాడాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. జ్యోతి బాపూలే 135 వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ శూద్రులు చదువుకోవడానికి అనర్హులు, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య ఉన్నత కులాలకు వారు సేవ చేయడానికే జన్మించారని నాటి మత చాందసవాదులు దుర్మార్గంగా చేసిన ప్రచారాన్ని ఎండ కట్టి, సమాజంలో కులపరమైన వివక్షతను, అంటరానితనాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని ధార పోసిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విజ్ఞానాన్ని పొందాలని చెప్పి అందుకోసం జీవితాంతం కృషి చేసి నిమ్న వర్గాల బ్రతుకుల్లో జ్యోతులు వెలిగించిన మహనీయుడు జ్యోతిబాపూలే అన్నారు . దోపిడీ వ్యవస్థ అంతం కావాలని. సమ సమాజం రావాలని పూలే కలలు కన్నారన్నారు. కానీ మన పాలకుల పెట్టుబడి దారి దోపిడీ విధానాల పుణ్యమా అని నేటికీ అంటరానితనం, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు అంతులేకుండా కొనసాగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే అందించిన పోరాట స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ప్రజలు చైతన్యంతో సంఘటితమై పోరాడి రాజ్యాధికారాన్ని సాధించాలన్నారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్, జన్ను రవి ,చంద్రశేఖర్, గంగదరి జగదీశ్వర్, రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికలకు సకలసదుపాలు సర్వం సిద్ధం చేయడం జరిగిందని హనుమకొండ జిల్లా వేలేరు మండల ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న ఒకప్రకటనలో తెలిపారు .ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల నేపద్యంలో వేలేరు మండలంలో 12 గ్రామపంచాయితీలు,106 వార్డులు ఉండగా ఈఎన్నికలలో పాల్గొనే వ్యక్తులు ఈనెల 30 వతేదీనుండీ ప్రభుత్వ ఆదేశాలన నుసరించి నామినేషన్‌కు సంబంధించిన సరైన ధృవపత్రాలు కలిగిఉండాలని ముఖ్యంగా లేటెస్టుగా ఏబ్యాంక్‌లోనైనా లేదా పోస్టు ఆఫీలో ఎకౌంట్ ఖాతకలిగి ఉండాలని తెలిపారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్‌కి డాక్టరేట్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న చిన్నాల పవన్ కుమార్ కు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జెయన్ టియు హెచ్) పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిన్నాల పవన్ కుమార్ తన సాంకేతిక పిహెచ్‌డి థీసిస్‌ను "లో పవర్ డిజైన్ ఆఫ్ డిజిటల్ సర్క్యూట్ ఉపయోగించి డ్యూయల్ గేట్ టన్నెల్ యఫ్‌ఈటిఎస్ అనే పేరుతో జె యన్ టియు హైదరాబాద్ పరీక్షల విభాగానికి సమర్పించారని, ఆయన వరంగల్‌లోని కిట్స్ ఈసిఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. శివాని పర్యవేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ కె వేణుమాధవ్, అసోసియేట్ ప్రొఫెసర్, ఈసిఈ విభాగపు హెడ్, డా. వి.వెంకటేశ్వర్ రెడ్డి, అందరూ డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ద్వారా పిహెచ్‌డి నీ పొందడం పట్ల చిన్నాల పవన్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# విజయవంతమైన కంటి ఆపరేషన్లు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ విడత ఉచిత కంటి వైద్య శిభిరం బుధవారం నిర్వహించగా ఆపరేషన్ నిమిత్తం శంకరా కంటి హాస్పటల్‌కు పంపించగా కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ఆపరేషన్ విజయవంతంగా భూక్య జంపన్న చేయించారు. శుక్రవారం ఆపరేషన్ చేయించుకున్న వారు ములుగుకు చేరుకున్నారు. వారితో భూక్య జంపన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని నెల రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ఆపరేషన్ చేయించుకున్న ప్రజలు భూక్య జంపన్నను ఆశీర్వదించారు. భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 23 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరాలలో ఇప్పటి వరకు 14680 మంది వివిధ గ్రామ, మండలాల ప్రజలకు ఉచిత బిసి, షుగర్, ఇతరేతర టెస్టులు చేయించారు. అందులో డాక్టర్ల సలహా మేరకు అవసరం రీత్యా ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 2633 మంది పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది.

# టీబీకి చికిత్సతో పాటు పోషకాహారం తప్పనిసరి

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 2030 నాటికి దేశంలో టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంతో పనిచేయడం జరుగుతున్నదని టీబీ సోకే అవకాశం ఉన్న 8 హై రిస్క్ గ్రూపులకు చెందిన వారికి పరీక్షలు, ఎక్స్ రే నిర్వహించడం జరుగుతున్నది జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు కొందరు ప్రైవేట్ ఆస్పత్రిలవారు, రెడ్ క్రాస్, మనూస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా 434 పోషకాహార కిట్లు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం డిఎంహెచ్ఓ కూడా తన సొంత ఖర్చులతో ఇప్పటివరకు 18 మందికి టీబి పోషణ్ కిట్స్ అందజేయడం జరిగినది. ఈ ఆరు నెలల చికిత్స అనంతరం వారి బరువులో పెరుగుదలను గమనించడం జరిగిందని,వారితో ముఖాముఖి గా మాట్లాడుతూ టీబీ చికిత్స ఎలా తీసుకుంటున్నారు, పోషణ కిట్లు వారికి ఏ విధంగా ఉపయోగపడ్డాయి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. తమకు ఆరోగ్య సిబ్బంది మందులు అందించడంతోపాటు రెగ్యులర్ గా మందులు తీసుకోవడం, దానితో పాటుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారని, ఆర్థికంగా తగిన స్తోమత లేని మాకు పోషణ కిట్లుచాలా ఉపయోగపడ్డాయని మందులతో పాటు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల తాము తొందరగా వ్యాధి నుండి కోలుకొని తమ రోజు వారి కార్యకలాపాలను కొనసాగించుకోవడం జరుగుతున్నదని కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి టీబి వ్యాధి లక్షణాలు గురించి, టిబి స్టిగ్మా గురించి చికిత్స పొందిన మీరు ఇతరులకు వివరించాలని ,హైపర్ టెన్షన్, డయాబెటిస్ లాగా జీవితాంతం ఈ మందులు వాడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా సూచించారు.ఈ టీవీ న్యూట్రిషన్ పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్లు డాక్టర్ ప్రభుదాసు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేష్ , డెమో వి అశోక్ రెడ్డి, సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ నుండి సదానందం,సూపర్ డెంట్ వేణు గోపాల్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యపురంలో సామాజిక ఆరోగ్య అధికారిగా పనిచేస్తున్న సుభాషిని శుక్రవారం పదవి విరమణచేశారు.ఈసందర్భంగా ఆమెను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రాథోడ్ శాలువాతో సత్కరించి సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య అధికారి సుభాషిని శేషజీవితంలో ఆయురారోగ్యంతో కుటుంబ సభ్యులతో సంతోషగా ఉండాలని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ యమున రాజు హెచ్ఎస్ గణేష్ హెమలత అరుణ్ హెల్త్‌అసిస్టెంట్ సర్ధార్‌బాబు లాలు వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయులను ఎన్నికల విధులు కెటాయించడం సరికాదు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** విశ్రాంత ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కెటాయించడం సరికాదని ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుధాకరాచారి, జిల్లా అధ్యక్షులు జి.ప్రసాద్‌లు అన్నారు. ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో మినహాయింపు సంబంధించి శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలపై అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కెటాయించడం సరికాదన్నారు. ఉద్యోగ విరమణకు ఆరు నెలల సమయం ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో నియమించకూడదనే నిబంధనను పాటించకపోవడం సరికాదన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు.

# చెకుముఖి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన లిటిల్ ఫ్లవర్ స్కూల్



**ప్రజాపక్షం/తొర్రూరు :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి సైన్స్ పోటీల్లో పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ నుండి శ్రీవేద, గీతిక, వరుణ్ సందేశ్‌లు ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను దేవేందర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, గైడ్ టీచర్ ఓంప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని యాపాల గడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బానోతు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో వారంతా కలిసి మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# రెండో రోజు కొనసాగిన నామినేషన్లు

**ప్రజాపక్షం/రేగొండ :** ప్రజలు సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు రెండో రోజు కొనసాగాయి. రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలలో తక్కువ సంఖ్యలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలాలు చేశారు. రేగొండ మండలంలో 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు తెలిపారు. గోరి కొత్తపల్లి మండలంలో 13 మంది సర్పంచ్ అభ్యర్థిలు నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు.

# భయం మూఢనమ్మాకాలు పెంచితే ఆలోచన సైన్స్‌ను పెంపొందిస్తుంది

## జెవివి సైన్స్ సంబురాల్లో డిఇఓ దక్షిణామూర్తి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** భయం మూఢనమ్మకాలను పెంచితే ఆలోచన సైన్స్‌ను పెంపొందిస్తుందని, దాన్ని సమాజానికి అందించడంలో భాగమే చెకుముఖి సైన్స్ సంబురాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌సి(రవిచంద్ర) కన్వెన్షన్‌లో జిల్లా స్థాయి చెకుముకి సంబురాలు పురస్కరించుకుని జెవివి జిల్లా అధ్యక్షులు సాహితి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఇఓ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సైన్స్‌పై అవగాహన పెంచేలా జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్‌ను అభివృద్ధిపర్చాలని ఆయన కోరారు. అనంతరం సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను అతిధులు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నెహ్రూరాథోడ్, ఆర్‌సి కన్వెన్షన్ అధినేత డాక్టర్ అనిల్‌గుప్త, డాక్టర్ అనిల్ గుప్త మాట్లాడారు. జెవివి జిల్లా స్థాయిలో విద్యార్థుల కోసం సమయాన్ని, డబ్బులను ఖర్చు చేస్తూ శ్రమిస్తున్నారని,ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకుని సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధానవక్తగా హాసరైన మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.జవీన్‌కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు, గైడ టీచర్స్‌తో సైన్స్‌పై సంభాషించారు. జీవితం అంటే చావు పుట్టుకల మధ్య ప్రయాణమని, ఆ ప్రయాణాన్ని మనిషి ఎలా తీసుకోవాలనేది ఆ వ్యకతి నిర్ణయించుకోవాలని, తెలియని స్థితి నుంచి తెలుసుకునే స్థితిలోకి రావడమే శాస్త్రీయ దృక్పదమని, ఆ ఆలోచన నుంచి వచ్చిన అంశమే శాస్త్రమని, అది సమాజ శ్రేయస్సుకోసం వినియోగించుకునే ప్రయత్నమే జెవివి చూస్తుందని అన్నారు. సైన్స్‌ను సూడో సైన్స్‌గా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని, ప్రజలు అప్పమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ మీద ఏకశిలా ఏంజిల్స్ స్కూల్ విద్యార్థులు వేసి స్కిట్ పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జెవివి రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ లింగంపల్లి దయానంద్, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఉపాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, కోశాధికారి ఇమ్మడి సునీత, చెకుముఖి కన్వీనర్ సురేష్, సీనియర్ నాయకులు మైస నాగయ్య, బయ్య రాంమోహన్, వెంకట్రామనర్సయ్య, ప్రసాదరావు, సాధ్వీమణి, ఉప్పల నివాసులు, సాబయ్య, సునీత, గాయత్రి జక్కి నాగేశ్వరావు, మోహన్‌కృష్ణ, గైడ్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తినే ఆధారంగా.. జీవన యాత్రలో బుడిగజంగాలు

## నెక్కొండలో అంజనేయస్వామి వేషంలో భిక్షాటన



**ప్రజాపక్షం/నెక్కొండ:**కర్నూలు జిల్లా డోన్ ప్రాంతానికి చెందిన బు డిగజంగాల ఉటుంబాలు ఆచారంగా కొనసాగుతున్న కుల వృత్తిని న మ్ముకొని జీవనం సాగిస్తున్నాయి. రామాయణం, మహా భారతం ఘ ట్టాల నుండి పుణ్య పురుషుల వేషాధారణతో ఇంటింటికి తిరిగి బిక్షాటన చేయడం వీరి వృత్తి, కొందరు పిల్లలకు బొమ్మలు, చిన్న చిన్న డ్రస్సులు అమ్ముకుంటు రోజువారీ అవసరాలు తీర్చుకుంటారు. ఇ దే తరహాలో నెక్కొండ మండల కేంద్రంలో అంజనేయ స్వామి వేష ంలో తిరుగుతూ కనిపించిన సిలువూరి పెద్దయ్య వయస్సు 45 ఏళ్లు, వరుసగా షాపులు, ఇళ్లను సందర్శిస్తూ బిక్షాటన చేస్తూ తన కు టుంబ జీవనోపాధి నెట్టుకొస్తున్నాడు. ఇద్దరు కుమారులు, ఒక కూ తురు మా పిల్లల చదువులు ఆగిపోకూడదనే ఈ వృత్తిని విడిచి పెట్టకుండా ప్రతి సంవత్సరం మూడు నాలుగు నెలలు తిరుగుతామని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఒకేసారి ఐదు నుండి పది కుటుంబాలు జిల్లా కేంద్రంలో క్యాంప్ వేసుకొని, అక్కడి నుండి మండలాల వారీగా తిరుగుతూ బిక్షాటన చేస్తుంటారని పెద్దయ్య తెలిపారు. మా కులవృత్తి నిలవాలి...మా పిల్లు చదువుకోవాలని ప్రభుత్వం మమ్మల్ని కూడా గుర్తించి కొంత ఆదరణ చూపిస్తే మా జీవితాల్లో వెలుగు వస్తుందని ఆయన ప్రార్థన స్వరంలో కోరతున్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన డిఎస్‌పి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో, జనగామ డీఎస్పీ రాజమహేంద్ర నాయక్ లింగాల ఘణపురం, నామినేషన్ కేంద్రాన్ని, శుక్రవారం సందర్శించారు. పరిశీలనలో భాగంగా, నామినేషన్ కేంద్రంలో, నామినేషన్ వేయడానికి వచ్చిన, ఒక చిన్నారి పిల్లలతో ఒక తల్లి, రాగ, అక్కడ నిలబడి ఉండడంతో, డీఎస్పీ, రాజమహేంద్ర నాయక్, పరిశీలించి, తల్లి దగ్గర నుండి, చిన్నారి ఎత్తుకొని, ముద్దాడారు. అనంతరం వారు మాట్లాడుతూ, అక్కడ క్షణం నుండి ప్రజల్లో మంచి అనుభూతి కలిగిందని, వారు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాలలో, శాంతి భద్రతలపై ప్రజల్లో భరోసా కలిగిందని, అధికారుల మానవత్వం కోణం కల్పించి, స్థానికులు పోలీసులపై, మరింత విశ్వాసం పెంచిందన్నారు. ఎన్నికల సమయంలో పోలీసులకు ప్రజలకు, దగ్గర సంబంధం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు పాల్పపడకూడదు

**ప్రజాపక్షం/రేగొండ:**నేటి నుండి జరగబోయే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ఓటర్లు పోటీ చేసే అభ్యర్థుల నుండి ఇలాంటి ప్రలోబాలకు పాల్పడకుండా తమ ఓటు ను సక్రమంగా వినయోగించు కోవాలని జిల్లా ఎస్పీ సంకిర్త్ ప్రజలకు సూచించారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నేటి నుండి జరగబోయే స్థానిక ఎన్ని ల్లో ఇలాంటి అవాంఛనియా సంఘటలు జరగకుండ నామిషషన్ సెంటర్‌ల వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఇదే గాక ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నానందున ఉలంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడును అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఘనపూర్ సర్కల్ సీఐ కరుణాకర్ రావు, ఎస్సై రాజేష్, థిలక్ నాథ్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు

## కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పైడుకుల ఆశోక్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** చల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల ఆశోక్ విచ్చేసి మొద్దులగూడెం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు తొడుసు కుమార్ కత్తుల రాజాలు యన గండుల మొగిలి తో పాటు తదితర నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా పైడాకుల ఆశోక్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలనను ఆదర్శంగా తీసుకుని ములుగు నియోజకవర్గ అభివృద్ధి జరగలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నమ్మి మొద్దులగుడెం గ్రామ నుండి బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క గారని సీతక్క అధజకారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పథకాలతో ముందుకు తీసురుపోతుంది అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని గ్రహించి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు తండా రవి వాసం శ్రావణ్ చింతపడు లక్ష్మి నారాయణ ఇర్ప విజయ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# సూర్యాపేట రణభేరికి భారీగా తరలిన గీత కార్మికులు



**ప్రజాపక్షం/ములుగు :**కల్లుగీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో కల్లుగీతా రణభేరి బహిరంగసభకు 8 మండలాల నుండి 1000 మంది గీతా కార్మికులు తరలివెళ్ళినట్లు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగు సత్య నారాయణ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య గౌడ్, గండు సదయ్య, తిర్రి సంపత్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, గడ్డం రాజమొగిలి గౌడ్, తాళ్ళపల్లి నరేందర్ గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్, జక్కి రాజు గౌడ్, పాల వీరస్వామి, గట్టు రాజులు తరలివెళ్ళారు.

# బహుజనుల విద్యకు బాటలు వేసిన విద్యావేత్త ఫూలే

## పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** బహుజనులకు విద్య అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ గుర్తు చేసుకున్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని పూలే ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేశ్వర్ మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు అన్నారు. బడుగుల సాధికారత కల్పించడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్ అధ్యక్షులు తాడూరి శాస్త్రి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ నాయకులు డాక్టర్ కే బిక్షాలు, శ్రీరామ్ వీరయ్య, డాక్టర్ ఎన్ వీణ, కందుల తరుణ్, తుర్పాటి వేంకటేష్, మాలోత్ సురేందర్, పి.వైష్ణవి, యశస్విని, డాక్టర్ ఎస్ జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధం



**ప్రజాపక్షం/నెక్కొండ:**మూడవ విడత ఎన్నికల కోసం ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. నెక్కొండ మండల స్థానిక సంస్థల మూడవ విడత ఎన్నికల కోసం అవసరమైన ఎన్నికల సామాగ్రిని రాష్ట్ర ఎన్నికల సంఘం నెక్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి పంపించింది. బ్యాలెట్ బాక్సులు, స్టేషనరీతో పాటు ఇతర ముఖ్య పత్రాలు కార్యాలయానికి చేరుకున్నాయి. ఎన్నికల ప్రక్రియలో ఏ ఆలస్యం ఉండకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎంపిడిఓ యాసం లావణ్య తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ సామాగ్రిని త్వరలోనే సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేయనున్నట్లు ఆమె వెల్లడించారు. మూడవ విడత పోలింగ్ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు పేర్కొన్నారు.

# పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి

## ఎంపిడిఓ లావణ్య



**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలో జరగనున్న స్థానిక సంస్థల మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి ఏ సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపిడిఓ యాసం లావణ్య సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్లను ముందుగానే పరిశీలించి, మరుగుదొడ్లు, తాగునీటి, భోజనం వంటి అత్యవసర సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె ఆదేశించారు. సిబ్బంది అడిగే సమాచారం, అవసరాలలు వెంటనే అందించాల్సిన బాధ్యత కార్యదర్శుదేనని గుర్తు చేశారు. ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ అధికారి దయాకర్, మండలంలోని 39 పంచాయతీల కార్యదర్శులు దయ్యాల సదానందం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు** : స్వామియే శరణమయ్యప్ప ,హరి హరి వాసనే శరణమయ్యప్ప అంటూ వేలాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషనతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్సన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెషన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అభ్యంతరం ఆద్యాత్మికత ఉట్టేపడేలా దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరి మలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండ వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజ కార్యక్రమాలు మద్యాహ్నం ఓంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాతి సుందరంగా రంగు రంగుల పువ్వులతో ఆలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర శ్రీ సుబ్రమణ్యస్వామి ,శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం , నెయ్యాబిషకం , నిర్వహించారు. పదునెట్టండిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులు ఆకట్టుకుంది. అనంతరం పదనెట్టంబడిపై దీపాలు వెలిగించారు. సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల శాసన మండలి సభ్యులు అంజిరెడ్డి,దుబ్బాక శాసన సభ్యులు ప్రభాకర్‌రెడ్డి ,శాసన మండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి,



గూడెం కుటుంబ సభ్యులు వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిదులు వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖల అధికారులు బారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'వి' హబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

ఆవిష్కరణ ఆదారిత పర్యావరణ

వ్యవస్థ ప్రత్యేక్ష పరిశీలన

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు** : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీ హబ్ ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మన దేశంలోమొట్టమెదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యులేటర్ అయిన వీ హబ్ ను పారిశ్రామిక సందర్శనలో బాగంగా విద్యార్థులు ప్రత్యేకంగా పరిశీలించి పలు విలువైన విషయాలను ఆకలింపు చేసుకున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ (వీడిసి) మహిళా సాదికారిత విభాగం సంయుక్త సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థాపకులు క్లబ్ (ఈక్లబ్) మహిళా నాయకులు ఫోరమ్ సహకారంతో ఈ నెల 24 న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. వీహబ్ యొక్క ఆవిష్కరణ ఆధారిత పర్యవరణ వ్యవస్థను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం కల్పించడం ఈ సందర్శన లక్ష్యం ,మహిళ నేతృత్వంలోని స్టాంప్ట్ లకు మార్గదర్వకత్వం వహించే ప్రోత్సహించే సాదికారత కల్పించే కార్యక్రమాలపై విద్యార్థులు విలువైన సమాచారాన్ని పొందారు వ్యవస్థాపక ఆలోచనలు స్కెలబుల్ వ్యాపార వెంచర్లగా ఎలా అభివృద్ధిచెందుతాయో వారు తెలుసుకున్నారు. అక్కడి వారితో నిర్వహించిన ముఖాముఖిలో పరిశీలన ఊహ సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఏలా ఉద్భవిస్తాయో గీతం విద్యార్థులు పరిశీలించారు. వీహబ్ లోని కార్యకలాపాలు వేగవంతమైన ఆలోచన సమస్య గుర్తింపు వినియోగదారు కేంద్రీకృత పరిష్కారా సృష్టిని ప్రోత్సహించాయి. సహకార బృందాలలో పనిచేస్తూ విద్యార్థులు త్వరిత నమూనాలను అభివృది చేయడమే కాక వాస్తవ ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనాత్మకత ఎలా వృద్ది చెందుతుందో స్వయంగా పరిశీలించారు. మహిళా సాదికారిత సెల్ ప్రతినిధులు డాక్టర్ ఏ ఫణి శ్రీతల్, డాక్టర్ దుర్గేష్, నందిని ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

**ప్రజాఫక్షం/ సదాశివపేట** : సదాశివపేట మండలం నంది కంది గ్రామంలో మన్మథరెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దైర్యం చెప్పారు. ఈ సమయంలో ఎమ్మెల్యేలు రావడంపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిజేపి అభ్యర్థుల గెలిపే ధ్యేయం

బిజేపి మండలపార్టీ

అద్యక్షుడు కావాలి ఐలేష్

**ప్రజాఫక్షం/ గుమ్మడిదల** : స్థానిక ఎన్నికల్లో బిజేపి అభ్యర్థుల గెలిపే ధ్యేయమని బిజేపి మండలపార్టీ అధ్యక్షుడు కావాలి ఐలేష్ అన్నారు. 11వ తేదిన జరిగే స్థానిక ఎన్నికలలో బిజేపి పార్టీ అభ్యర్థుల గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం కేంద్ర ప్రదాని అయినటువంటి నరేంద్ర మోడీ వైపు చూస్తుందని ఆయన తీసుకునే నిర్ణయాలు ప్రజలకు మేలు చేసి విధంగా ఉంటాయని అట్లాగే మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి అండగా ఉంటారని గుమ్మడిదల మండల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కట్టుబడి పనిచేయాలని ప్రజల్లో మంచి సేవలు అందించగల పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే అభ్యర్థులను ఎంపిక చేసే నామినేషన్, దాఖలు,చేస్తామని సూచించారు.

## బడుగు ,బలహీన వర్గాల హక్కుల కోసం

# పోరాడిన మహనీయుడు పూలే

బిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ప్రభు గౌడ్

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి** : బహుజన సంఘాల నాయకులు జ్యోతి రావు పూల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. ప్రభుగౌడ్ మాట్లాడుతూ జ్యోతి పూలే వర్ధంతి రోజు కనీసం విగ్రహం దగ్గర శుభ్రం చేసి మాల వసే వాళ్లు కూడా కరువయ్యారన్నారు. ప్రభుత్వ చర్య తీసుకుని జన్మదినం వర్దంతిలను జరపాలని కోరారు. బహుజన సంఘం నాయకులు అనంతయ్య, సిహెచ్, రాములు, అశోక్, మాణిక్యం, బిసి జేఏసి వర్కింగ్ చైర్మన్ లు కుమ్మరి సాయిలు,గోకుల్ కృష్ణ వైస్



చైర్మన్ శ్రీదర్,మహేంద్ర కన్వీనర్, మల్లికార్జున్ పాటిల్, కొప్పిర హరి హరి కిషన్ ,మహేష్ కుమార్ సుదాకర్ గౌడ్, బహుజన నాయకులు డప్పోళ్ల రమేష్, పాండు, రంగం నంద కిషోర్ ,సాయి, బాష, నాయికోటి రాజు, శ్రీనివాస్, పాండు రంగం చంద్ర మోహన్ చారి,వేణుగోపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజు కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

**ప్రజాపక్షం/ కొండాపూర్** : స్థానిక సంస్థల ఎన్నికల వేళ కొండాపూర్ మండలంలో నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. మండల పరిదిలో మల్కాపూర్, మునిదేవుని పల్లి, తేర్పోల్, తోగర్పల్లి,, మారేపల్లి, మందాపూర్, గ్రామాలతో కలిపి మొత్తం 6 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మండలంలో 24 గ్రామాలకు శుక్రవారం ఆయా గ్రామాలకు సంబందించిన 44 మంది సర్పంచ్ స్థానాలకు , 202మంది వార్డు స్థానాలకు పోటీదారులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో నామినేషన్లనుదాఖలు చేశారు. కొండాపూర్ నుండి మాస్కు అలవేణి, నర్సింహారెడ్డి, గుంతపల్లి అనంత్‌రెడ్డి, మాల్లాపూర్,అనిల్, గిర్మాపూర్, మహేష్, మారేపల్లి వినయ్, తో పాటు తదితర గ్రామాలలో పోటీదారులు నామినేషన్లను దాఖలుచేశారు. నామినేషన స్వీకరణ కేంద్రాలను ఆర్డిఓ రాజేందర్ సందిర్శంచారు. కేంద్రాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## స్థానిక ఎన్నికలు సజావుగా సాగేందుకు సాహకరించాలి

ఎంపిడిఒ ప్రవణ్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిడివో ప్రవీణ్ తెలిపారు.గ్రామ పంచాయితీ ఎన్నికల సంధర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ,సిపిఎం,బీఆర్‌ఎస్,బీజేపి పార్టీల నాయకులు బోనగిరి రూపేస్,తిప్పారపు శ్రీనివాస్,పాకాల మహిపాల్ రెడ్డి,కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్నికల కోడ్ అమలు

చట్టాన్ని ఉల్లగిస్తే కఠిన చర్యలు తప్పవు

ఎస్ఐ బి సౌజన్య

**ప్రజాపక్షం/బెజ్జంకి:** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్య మండలంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని ఎస్ఐ బి.సౌజన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైనా తమ అవసరం నిమిత్తం 50 వేల నగదు కంటే ఎక్కువ మొత్తంను తమ వెంట తసుకెళ్ళారాదని మద్యం,ఆయుధాలు (తుపాకులు) నిషేదమని వెంట ఉండరాని తక్షనమే పోలీస్టేషన్‌లో అందజేయాలని తెలిపారు.ఊరేగింపు కార్యక్రమాలు వంటి వాటికి పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట

నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ

**ప్రజాపక్షం/సిద్దిపేట:** నియోజకవర్గంలో ఉన్న సర్పంచ్ స్థానాల్లో నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెంఢానే ఎగరాలని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ అన్నారు.శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల,గ్రామాల పార్టీ శాఖ అధ్యక్షులతో స్థానిక సంస్తల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులే సర్పంచ్‌లుగా గెలవాలని అన్నారు.అందుకు మండల,గ్రామ శాఖ అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రతి గడపగడపకు తసుకేళ్ళాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్,జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి ,సీనియర్ నాయకులు కలిమొద్దీన్,బొమ్మల యాదగిరి దాస అంజన్న,శ్రీనివాస్,వివిధ మండలాల అధ్యక్షులు బిక్షపతి,మహేందర్,రాజమల్లయ్య,అంజిరెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకుడు పూలే

నీలం మదు ముదిరాజ్

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు** : పూలే 135 వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని నీలం నివాసంలో పూలే చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు ఆర్పించారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మదు ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు పూలే అన్నారు. మహిళా విద్య బడుగు వర్గాల అభున్యతి కోసం పూలే దంపతులు స్థాపించిన సత్యశోదక్, సమాజ్, వల్ల సమాజంలో ఉన్న అంటరానితనం ,కులవ్యవస్థ నిర్మూలనకు కారణమైంది అన్నారు. ఆయన చూపిన బాట సమాజానికి అనుసరణీయమని నీలం మధు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్జు, వంశీ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# కులవాద చీకటిపై... తొలి వెలుగు మహాత్మ జ్యోతిరావు

**ప్రజాపక్షం/గజ్వేల్:** కులవాద చీకటిపై తొలి వెలుగు మహాత్మ జ్యోతీ రావు పూలే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు మాదిగ, మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం కార్య దర్శి నీరుడి స్వామి కీర్తించారు. గజ్వేల్ లోని అంబే ద్కర్ విగ్రహం వద్ద పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారు మాట్లాడారు. జ్యోతీ బాపులే సత్య శోధక సమాజం ఏర్పాటుతో బ్రాహ్మణేతర ఉద్యమం నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకున్నదని స్పష్టం చేశారు. పీడిత ప్రజలలో, బాంబే కార్మిక వర్గం లోనూ, రైతాంగంలోనూ, పూనేలో అంటరాని వారి లోనూ పూలే దృష్టి సారించినట్లు తెలిపారు. జాతిపర మైన కుల వ్యవస్థ పుట్టుక సిద్ధాంతాన్ని వ్యాఖ్యానించి, సత్యశోధక్ సమాజ్ రైతాంగంతో సంబంధాలు పెట్టు కున్నట్లు గుర్తు చేశారు. సత్యశోధక్ సమాజ్ బ్రాహ్మణ పురోహితులు చేసే పెళ్లి తంతును తిరస్కరించి స్త్రీల కోసం పాఠశాలలను, అనాథ స్త్రీలకు ఆశ్రమాన్ని ప్రారంభించి విధవలకు గుండ్లు గీయరాదని నిర్ణయిం చుకున్న మంగళుల సమ్మెకు నాయకత్వం వహించి నట్లు చెప్పారు. మంచి నీటి బావులను వారికి అందు బాటులోకి తేగా, బాంబే జౌళి కార్మికుల మొదటి సంస్కరణ వాద సంస్థ మిల్ హాండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతాంగంలో ఆధు నిక వ్యవసాయ వ్యాప్తి కోసం పూలే కృషి చేయగా, స్వయంగా నీటిని సాగుకు ఉపయోగించి ఇతరులకు మార్గదర్శిగా నిలిచినట్లు పేర్కొన్నారు. సహకార సంస్థల ఏర్పాటును సమర్థించగా, ఇది సత్యశోధక్ సమాజ్ లో ముఖ్యమైన అంశమని అన్నారు. మొదటి సారి పూలేనే మరాఠీ శూద్ర రైతాంగపు పునరుజ్జీవనా నికి ప్రతీకగా శివాజీని ఉపయోగించగా, మరాఠీ భాషలో విద్యాబోధన కోసం, పాలనా యంత్రాం గంలో వంశపారంపర్యానికి వ్యతిరేకంగా పోరాటం



చేసినట్లు చెప్పారు. బ్రాహ్మణ ఆధిపత్య కుల భావజా లానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం పరో క్షంగా వర్గ పోరాటమే భూస్వామ్య పెట్టుబడి దారి వర్గాలకు వ్యతిరేకంగా, కుల నిర్మూలన పోరాటాన్ని కొనసాగించిన గొప్ప ఉద్యమ కారుడని వివరించారు. నేతలు బాకీ స్వామి, అట్కూరి రాములు, గిల్క చందు, బెజ్జంకి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి సర్పంచ్ బరిలో వేదాంత్ మౌర్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా అల్లా దుర్గం మండల్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత్ మౌర్య రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో శుక్రవారం నామినేషన్ వే శారు. వేదాంత్ మౌర్య మాట్లాడుతూ, స్థా నిక సంస్థల్లో విద్యార్థులకు యువకులకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని నేటి బా లలే రేపటి పౌరులుగా, భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే స త్తా యువకులకు మాత్రమే ఉంటుందని యువత తలుసుకుంటే రాజ్యాన్ని నిలబెట్టొ చ్చని అలాగే రాజ్యాన్ని కూల్చే సామర్థ్యం యువకులకు విద్యార్థులకు ఉంటుందని, యువత తలుచుకుంటే గ్రామపంచాయతీని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడానికి ఆస్కారం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలకి అందు బాటులో ఉండి, ప్రజాసేవ కోసం అహర్ని శలు కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానన్నారు.

## మండల అధ్యక్షులుగా అచ్చన్న పల్లి లక్ష్మీనారాయణ

**ప్రజాపక్షం/కొల్చారం:** బుధవారం రోజు జరిగిన తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం) కొల్చారం మండలం కార్య వర్గ సమావేశంలో నూతన మండల కార్య వర్గం ప్రధాన బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షు లుగా అచ్చన్నపల్లి లక్ష్మీనారాయణ, ఎస్జి టి ప్రాథమిక పాఠశాల వరిగుంతం తాండ మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ శ్రీని వాస్ ఎస్ఏ హిందీ జడ్పిహెచ్ఎస్ రంగం పేట, మండల ఉపాధ్యక్షులుగా చామంతుల అరవింద్, ఎస్జిటి స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రాథమిక పాఠశాల కొల్చారం ని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా జ్యోతిపూలే వర్ధంతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుక లను గ్రామ యువజన సంఘాల నాయ కుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేసి సమానత్వానికి ప్రతిగా నిలిచా రని కొనియాడారు.

# సంక్షేమ పథకాలు సర్పంచులను గెలిపిస్తాయి

### మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్

**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రతి గ్రామ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కా ర్యకర్తలు సమిష్టి గా కృషి చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన కొల్చారం లో గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం శు క్రవారం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మం డల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడు తూ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నాడని, ఈ విషయం ఇంటింటికి తిరిగి ప్ర చా రం నిర్వహించాలన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, అ లాగే బిఆర్ఎస్ నాయకులే ప్రభుత్వ పథకాలను పంచుకు న్నారని అన్నారు. ఈ విషయాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి విజయ దుందుభి మోగించాలని అన్నారు. కార్యకర్తలు చాయ్ నీళ్ల తాగైన కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సంద ర్భంగా అన్ని గ్రామాల నాయకులు గెలుపు గుర్రాలను



ఎంపిక చేసుకోవాలన్నారు. అప్పాజీ పల్లి గ్రామం నుంచి గజిని వెంకట్ గౌడ్, కొంగోడు గ్రామం నుంచి బందెల సామిల్, తుక్కాపూర్ గ్రామం నుంచి శివప్ప గారి శ్రీశైలం, పైతర గ్రామం నుంచి ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గా ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి అల్లు మల్లారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ మధు సూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయ కులు ఏళ్లుగారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బండి రమేష్, విజయ్ గౌడ్, బందెల సామెల్, బండి మల్లేష్, మన్నె కిష్టయ్య, జనార్ధన్ రెడ్డి, అది నాగేశ్వర్ రావు, జోగి పేట విఠల్, నర్సింలు, గొండ కృష్ణ, శ్రీశైలం, మన్నె శ్రీని వాస్, భూమయ్య, రమేష్, నాయిని లక్ష్మయ్య, చిన్న రాయన్న, ఏసురాజ్, అశోక్, లంబాడి పొందు, సుధాకర్, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, కంచర్ల నాగరాజ్, తుడుం రామకృష్ణ, సిద్ధప్ప, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/మెదక్ :** గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల్లో పోటీచేసే అభ్యర్థులకు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని, నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీ లించాలని, నామినేషన్ పత్రాల్లో ఏవైనా సర్టిఫికెట్లు సమ ర్పించకపోతే చెక్ లిస్టులో రాసిచ్చి నామినేషన్ చివరి రోజు వరకు తప్పనిసరిగా అందివ్వాలని గూగుల్ మీట్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లాల ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లతో కలిసి ఎంపీడీవోలు, ఆర్వోలు ఏఆర్వోలకు తగు సలహాలు సూచ నలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధి కారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో పోటీచేసే అభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలి. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా



పరిశీలించాలనీ సూచించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా సర్టిఫికెట్లు సమర్పించకపోతే చెక్ లిస్టులో రాసిచ్చి, నామినేషన్ చివరి రోజు వరకు తప్పనిసరిగా అందివ్వాల న్నారు. ఎన్నికల అధికారులు వచ్చిన నామినేషన్ను టీ పోల్స్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ఎన్ని కల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. రెండవ పేజ్ ఎన్నికల కోసం అధికారుల సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## టీచర్ అదిత్య గౌడ్ జాతీయస్తాయి పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/రేగోడ్ :** లంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ వారు నిర్వహించిన అఖిల భారత సివిల్ సర్వీస్ సంగీతం నృత్యం నాటక పోటీల్లో రేగోడ్ మండలంలోని మర్పల్లి పాఠశాల ఉపాధ్యాయుడు పనిచేస్తున్న ఆదిత్య గౌడ్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యారు జాయస్థాయి పోటీలకు ఎంపికైన ఆదిత్య గౌడ్ ను ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ మండల ప్రధాన అధ్యక్షుడు సందీప్ నరేష్ అభినందించారు

## ఎన్నికల నిబంధనలు పాటించాలి ఎస్సై పోచయ్య

**ప్రజాపక్షం/రేగోడ్:** పంచాయతీ ఎ న్నికలలో నిబంధనలు పాటించాలని ఎస్సై పోచయ్య గురువారం తెలిపా రు గ్రామాల్లో ర్యాలీలు సమావేశాలు సభలు మైకులు ఏర్పాటుకు అనుమ తులు తప్పనిసరి తీసుకోవాలని సూ చించారు నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల కోడ్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## ప్రజావాణి రద్దు .. ఎన్నికల అధికారి:కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అదికారి ,కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## గంజాయి కేసులో నలుగురికి పదేళ్ల జైలు శిక్ష

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి ఫస్ట్ క్లాస్ అడిషనల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి జయంతి నలుగురు గంజాయి అక్రమ రవాణ నిందితులకు పదేళ్ల పాటు జైలు శిక్ష, రూ. లక్ష చొప్పున జరిమాన విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువడించారని మెదక్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ తెలిపారు. 2021 ఫిబ్రవరిలో 102 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తు ఉండగా జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ నమోదు చేశారు. సంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై హెచ్‌వి మోహన్ కుమార్ రమేష్ రెడ్డి గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసును జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై ఎంటికుమార్ కేసు నమోదు చేశారని డీసీ తెలిపారు. ఈ కేసులో సంగారెడ్డి జిల్లా కోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తి జయంతి, రాథోడ్ మోహన్,రాథోడ్ వెంకట్ కేతావత్ ,పాండు నాయక్ రాథోడ్ మెతిరాంలకు పది సంవ త్సరాల జైలు శిక్షతోపాటు రూ. లక్ష చొప్పున జరిమాన విధించారు. గంజాయి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సిబ్బంది డిప్యూటీ కమిషనర్ హరికిషన్ అభినందించారు. ఒరిస్సా నుంచి ఐదు కిలోల గంజాయిని అక్రమ రవాణా చేసిన సర జిత్ బిశ్వాస (36) అనే ఒరిస్సా మాల్కాన్ గిరి జిల్లా కు చెందిన నిందితుడికి సంగారెడ్డి ఫస్టు క్లాస్ అడిషనల్ సెషన్ కోర్టు న్యాయ మూర్తి జయంతి ఐదు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా శుక్రవారం విధించారు. ఈ కేసును సంగారెడ్డి సీఐగా ఉన్న మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. ఇదే రోజు మరో కేసులో నలుగురికి ఐదేళ్ల పాటు శిక్షలు విదించారు. సంగారెడ్డి లో రెండు కేసుల్లో ఐదుగురికి శిక్షలుపడడానికి కృషిచేసిన ఎక్సైజ్ సిబ్బందిని మెదక్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ఈ ఎస్ శ్రీనివాసరావులు అభినందించారు.

## ఢీకొన్న కారు.. మహిళ స్పాట్ డెడ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రోడ్డు దాటుతున్న ఓ మహిళను వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన సంఘ టన సంగారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ రామునా యుడు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 11.15 గంటలకు భానూర్ గ్రామం పటాన్చెరు మండలంకు చెందిన మొగిలి గారి ద్వారకేశ్వరి (52) సంగారెడ్డి పట్టణంలోని స్టార్ హాస్పటల్ దగ్గర శ్రీ కృష్ణ టెంపుల్ ఆర్చ్ సమీపంలో నడుచుకుంటూ రోడ్డు దాటు తోంది. అదే సమయంలో పోతిరెడ్డి పల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి కొత్త బస్టాండ్ వైపు వస్తున్న హుండాయ్ కారు నంబర్ ఎపి39క్యూ డబ్ల్యు, 2929 గల కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా ఆమెను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యి అక్కడి కక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకు హరిచరణ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నామినేషన్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/రేగోడ్ :** పంచాయతీ ఎన్నికల నామినేషన్ ఏర్పాట్లను గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు గ్రామ పంచాయతీలు వార్డుల వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లను అడిగి తెలుసుకునాకన్నారు నామినేషన్ పత్రాలను పరిశీలించి తీసుకోవా లని సూచించరు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి ఎంపీడీవో సీదా రావమ్మ రమేష్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రెండవ రోజు నామినేషన్లు సర్పంచ్ 14 వార్డ్ మెంబర్ 11

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** స్థానిక సంస్థ ఎన్నికల్లో రెండో రోజు శుక్ర వారం సర్పంచులు, నామినేషన్లు అల్లాదుర్గం 1, నడిమి తండా 2, రెడ్డిపల్లి 2, చేవెళ్ల 1, మాందాపూర్ 2, కాగితంపల్లి 1, పెద్దాపూర్ 1, అప్పాజీపల్లి 2, రాంపూర్ 2, వార్డు మెంబర్ నామినేషన్లు నడుమి తాండ 5, రెడ్డిపల్లి 4, మాందాపూర్ 1, ముప్పారం 1 దాఖలైనట్లు ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల మహా ధర్నా కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం, తొర్రూరు :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న హైదరాబాద్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణతో పాటు జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సర కాలంలో అత్యంత నిరాధరణకు గురైన వర్గం జర్నలిస్టులేనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏమాత్రం మెరుగుపడలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయిని అన్నారు. మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరుచూ మార్చడం, ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దానిపై దృష్టి సారించకపోవడంతో జర్నలిస్టుల్లో ఆందోళన కలిగించిందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పలుమార్లు విజ్ఞాపనపత్రాలు అందజేసినా, కలిసిన ప్రతిసారి మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో సహా 33జిల్లాలో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. దీనిపై ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్య తరగతి పత్రికలను ఆదుకోవాలన్న న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6న జరిగిన యూనియన్ రాష్ట్రకార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద ఉదయం పది గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టీయూడబ్ల్యూజే నిర్ణయం తీసుకుందన్నారు. జర్నలిస్టుల డిమాండ్ల సాధన కోసం ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొనాలని కోరారు.

## ఎపుడు ఎన్నికలు వచ్చినా కేసీఆరే సీఎం : మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎన్నికలు ఎప్పుడొచ్చినా కేసీఆర్ సీఎం అవుతారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామ ఇంచార్జీలు నాయకుల వారీగా సన్నాహక సమావేశం నిర్వహంచగా దయాకర్‌రావు హాజరై మాట్లాడుతూ బీసీలను మోసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుని చేతిలో పడి నాశనం అవుతుందన్నారు.బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, నాయకులు మల్లేష సోమ నర్సయ్య, సోమయ్య, జలంధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## రెండవ రోజు 44 సర్పంచ్, 47 వార్డు సభ్యుల నామినేషన్ల దాఖలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గ్రామ పంచాయితి ఎన్నికల నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలో నామినేషన్ ప్రక్రియకు ఏడు క్లస్టర్ల వారీగా అధికారులు ఏర్పాట్లు చేయగా రెండవ రోజు 44 సర్పంచ్ నామినేషన్లు దాఖలు కాగా, 47 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు. అశ్వరావుపల్లి క్లస్టర్‌లో అశ్వరావుపల్లి నుండి 4, యాపల గడ్డ తండా నుండి 1, కుసుంబాయి తండా నుండి 1, ఖిలాషాపూర్ క్లస్టర్లో ఖిలాషాపూర్ నుండి 1, దాసన్నగూడెం నుండి 1, మంగల్‌బండ తండా నుండి 1, మేకల గట్టు క్లస్టర్లో మేకల గట్టు నుండి 4, మండల గూడెం నుండి 2, గిద్ద బండ తండా నుండి 3, మాదారం క్లస్టర్‌లో మాదారం నుండి 2 పతేషాపూర్ నుండి 2, లక్ష్మి తండా నుండి 1, రఘునాథపల్లి క్లస్టర్‌లో కుర్చపల్లి నుండి 3, కోమల్ల నుండి 4, గోవర్ధనగిరి నుండి 1, నిడిగొండ క్లస్టర్‌లో నిడిగొండ నుండి 1, ఎల్లారెడ్డి గూడెం నుండి 1, శ్రీమన్నారాయణ పురం నుండి 2, బానాజీపేట నుండి 1, పడమటి గూడెం నుండి 2, కంచనపల్లి క్లస్టర్లో కంచనపల్లి నుండి 2, శివాజీ నగర్ నుండి 1, గబ్బెట నుండి 1, కోడూర్ నుండి 1, కన్నయ్యపల్లి నుండి 1 మొత్తం సర్పంచ్ అభ్యర్థులుగా 44 మంది నామినేషన్లు దాఖలు కాగా, 47 మంది వార్డు సభ్యులుగా నామినేషన్‌లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

## తూర్పుగూడెంను నిడిగొండ గ్రామ పంచాయతీలో కలపాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పడమటి గూడెం గ్రామ పంచాయితి పరిధిలో ఉన్న తూర్పుగూడెంను తిరిగి నిడిగొండ గ్రామ పంచాయితిలో కలపాలని తూర్పుగూడెం ప్రజలు శుక్రవారం ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2018 వరకు పడమటిగూడెం, తూర్పుగూడెం నిడిగొండ గ్రామ పంచాయితి పరిధిలోనే ఉండేవి. 2019లో పడమటిగూడెం, తూర్పుగూడెంను కలిపి పడమటిగూడెం నూతన గ్రామ పంచాయితిగా ఏర్పాటుచేశారు. 2019లో జరిగిన పంచాయితి ఎన్నికలలో పడమటిగూడెంకు చెందిన మల్రెడ్డి పద్మను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019లో తూర్పు, పడమటి గూడెం ప్రజల ఒప్పందం ప్రకారం ఈ సారి జరిగే పంచాయితి ఎన్నికలలో తూర్పుగూడెంకు చెందిన వారిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా పడమటిగూడెం వాసులు ఈ సారి కూడా వారే సర్పంచ్‌గా నామినేషన్ వేయడంతో రెండు గూడెం వాసుల మధ్య సర్పంచ్ పదవి విషయంలో వివాదం చోటు చేసుకుంది. దీంతో తూర్పుగూడెం వాసులంతా ఏకమై తిరిగి తూర్పుగూడెంను నిడిగొండ జీపీలోనే కలపాలని నినాదాలు చేశారు.

## కల్లుగీత కార్మిక సంఘం 4వ మసభలకు తరలిన నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సూర్యపేట జిల్లా కేంద్రంలో జరుగనున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఉద్దేశంతో మండలంలోని పెద్దమడూర్, కోలుకొండ, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల, గొల్లపెల్లి, తదితర గ్రామాల నుండి కేజీకేఎస్ గౌడ సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌడస్తులు, కేజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అర్జుల సునీత సుదాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరిగొప్పుల కేంద్రంలో జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం వచ్చినందున పోటీ చేయడానికి బరిలో ఉంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరేపేద ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని, నిత్యం గ్రామంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం తనకు వచ్చిందని కావున ఓటు వేసి ప్రజలు గెలిపించాలని వేడుకున్నారు.

## బంగారం ఇస్తానని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్న భార్యభర్తలు అరెస్ట్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ ఆమె భర్త వెంకటయ్యలు బంగారం ఇస్తానని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్న భార్యభర్తలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ డి పవన్‌కుమార్ తెలిపారు.వీరిపై గతంలో కూడా కేసులున్నాయన్నారు. బొమ్మగాని పద్మ నుండి 4.74లక్షలు, మంద రజిత వద్ద రూ.6.07లక్షలు, జయవద్ద 5.93లక్షలు, జఫర్‌గడ్ మండలంలోని కోణాచలంకు చెందిన సుమారు నలుగురు మహిళల నుండి సుమారు రూ.15లక్షల వరకు బంగారం ఇస్తానని మోసం చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి వారిని రిమాండ్‌కు తరలించడం జరగిందన్నారు.

## పిఆర్‌టియు అసోసియేటెడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అంజయ్య

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పీఆర్‌టీయూ అసోసియేషన్ రా అధ్యక్షులుగా, మండల కేంద్రానికి చెందిన అంబటి అంజయ్యను నియమించినట్లు రాష్ట్ర సంఘం అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని క్లస్టర్ ఇంచార్జిలు కోరారు.బాలచందర్, మల్లారెడ్డిలు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి గులాబీజెండా ఎగురవేయించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థులుగా కోనేటి వాణిశ్రీ, కొలుగూరి రా ములు, పోతుల వెంకటేష్, కల్లూరి స్రవంతి, ఎండీ ఆజాం, కొంతం చంద్రకళ కనకయ్య, నరసింహులు, శ్రీధర్‌గౌడ్, కళ్యాణిలను ఇంచార్జిలు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులుగా ప్రకటించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్య అధ్యక్షతన యాబై మందికి దంత పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. పీడీజీలు డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, పీడీజీ లక్ష్మి నర్సింహారావు, జీఎంటీ ఆర్‌సీ దామెర సరేశ్, జెడ్‌సీ చిదిరాల నవీన్‌కుమార్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్ పాల్గొన్నారు.

## చెక్‌ముఖి పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మంజీరా విద్యార్థులు

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మంజీరా విద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు చెక్‌ముఖి పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జితెందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మంజీరా విద్యార్థులు పదవ తరగతికి చెందిన ఎం. మహతి, తొమ్మిదవ తరగతికి చెందిన ఎస్. అఖిల, ఎనిమిదవ తరగతికి చెందిన వి. శివకుమార్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. డిసెంబర్ 1214 తేదిల్లో కరీంనగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు వాసవి, శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహాత్మాజ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** మహాత్మాజ్యోతిబాపూలే 135వ వర్ధంతి వేడుకలను రామాయంపేటలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే నేటి తరం యువకులు పూలే సంస్కరణలను ఆదర్శంగా తీసుకొని విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదించాలన్నారు. నేటి యువత పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దోమకొండ యాదగిరి, చిలుక స్వామి, తొంటవాలి యాదగిరి, భూమ కిషన్, శివ, చింతల స్వామితో పాటు బీసీ, ఎస్‌సి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముఖిలో శివ్వంపేట ద్వితియస్థానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** చెకుముఖి జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో శివ్వంపేట మండలం రత్నాపూర్ పాఠశాల విధ్యార్థులు ద్వితియస్థానంలో నిలిచారు.ఎంఈఓ బుచ్యానాయక్, హెచ్ ఎం వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డిలు విద్యార్థుల ను అభినందించారు. జిల్లాస్థాయిలో రాణించడం అభినందనీయమని వారు.

## పస్రా సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య సుమలత

గ్రామ అభివృద్ధి కి నూతన దిశ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పస్రా గ్రామపంచాయతీలో రాజకీయ వేడి మరింత పెరిగింది రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరుపున భూక్య సుమలత ను అధికార పార్టీ నాయకత్వం ప్రకటించింది ఈ నిర్ణయంతో పస్రా రాజకీయ వాతావరణం కొత్త మలుపు తిరిగినట్లు స్థానిక విశ్లేషకులు అంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సుమలత గ్రామంలో పలు సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై పనిచేస్తున్న నాయకురాలు త్రాగు నీరు అంతర్గత రహదారులు కాలువలు యువత ఉపాధి మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా ముందుంచి పస్రా అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఆమె వెల్లడించారు పార్టీ శ్రేణులు సుమలత అభ్యర్థిత్వంతో ఉత్సాహంగా మారాయి త్వరలోనే భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల నాయకులు తెలిపారు ఈ సారి పస్రాలో ప్రజల పక్షాన నిలిచేది కాంగెస్ నే అని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పంచాయితి ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలనుకాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.కష్టపడ్డ ప్రతి కార్యక్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.ప్రజలు రేవంత్‌రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో 90శాతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నవీన్, నాయకులు పి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, రాంబాబు, బాలు నాయక్, భాస్కర్‌రెడ్డి, యాకయ్య, అశోక్, సుందర్, రాంరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, కళింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# సోయా రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : విఠల్‌రెడ్డి హామీ



ప్రజాపక్షం/కుంటాల : ముధోల్ నియోజకవర్గంలో సోయా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విఠల్ రెడ్డి అన్నారు.కుంటాల మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోయా కొనుగోలు కేంద్రంలో మార్క్‌ఫెడ్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ తూకం వేసి పంపిన సోయా ధాన్యాన్ని తిప్పి పంపడంతో నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బి.ఆర్.ఎస్ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి దీక్ష శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,నాఫెడ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.అకాల వర్షాలతో దెబ్బతిన్న సోయలను ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతుల తరపున విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో సోయా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.దీంతో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి చొరవతో దీక్ష విరమిస్తున్నట్లు దత్తు ప్రకటించగా నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.తహసిల్దార్ కమల్ సింగ్, ఎస్సై అశోక్,వైద్య సిబ్బంది, నాయకులు రైతులు ఉన్నారు.

## బిజెపిలో చేరికలు

ప్రజాపక్షం/లక్ష్మణచందా : లక్ష్మణచందా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వద్యాల్ గ్రామానికి చెందిన,గె.శ్రీనివాస్,తాజా మాజీ వార్డు మెంబర్ సాగర్,కనకాపూర్ గ్రామ నాయకులు తిరుపతితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు.ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.మండల అధ్యక్షుడు చిన్నయ్య, తాజా మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్,మండల నాయకులు లక్ష్మన్, గోవర్ధన్, లింగాగౌడ్, రమణ గౌడ్, వేణుగౌడ్,గంగాధర్‌తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలకు 30న ఎంపికలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టిసిఏ) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి,క్రికెట్ పోటీలు 'ది తెలంగాణ గోల్డ్ కప్' ను వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించడానికి నిర్ణయించినట్లు టీసీఏ నిర్మల్ జిల్లా కమిటీ ప్రకటించింది.ఈ మేరకు,టీసీఏ నిర్మల్ జిల్లా కమిటీ ప్రకటించింది.ఈ మేరకు టీసీఏ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బోస్లే బాజీరావు పటేల్,ప్రధాన కార్యదర్శి మురళి,జట్టు కోచ్ రామరాజ్,టీసీఏ మీడియా మెంబర్ మణికేత్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ పోటీలు మొదట జిల్లా స్థాయి,ఆ తరువాత జోనల్ స్థాయి,అనంతరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.ఈ పోటీల్లో పాల్గొనడానికి జిల్లా స్థాయిలో ఈ నెల 30న (శనివారం) ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో గండి రామన్న సాయి బాబా దేవాలయం సమీపంలో గల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో క్రికెట్ ఎంపికలు ఉంటాయని తెలిపారు. వారు క్రికెట్ కిట్,వైట్ డ్రెస్ ధరించి,ఆధార్ కార్డుతో రావాలని నిర్వాహకులు కోరారు.

## కుల వివక్షతను రూపుమాపిన మహనీయుడు జ్యోతిరావు పూలే

ప్రజాపక్షం/భూపాలపల్లి :జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పనిచేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుల వివక్షత ను రూపుమాపడానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బహుజన పితామహుడు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన నిబద్ధతగల నాయకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. జేఏసీ నాయకులు ఇస్లావత్ దేవన్, క్యాథరాజు, సాంబమూర్తి, గట్ల రాజన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గల్లీల్లో పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలో వివిధ గల్లీ లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యల గురించి కాసరోల ప్రవీణ్ భారతీయ జనతా పార్టీ బైంసా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ అలియాస్(బండి సంజయ్)దృష్టికి తిసుకెలితే వెంటనే స్పందించి మన్సిపల్ శాఖ అధికారుల వద్ద సమస్యల గురించి వివరంచి అట్టి సమస్యలను నివారిస్తున్న ప్రజా సేవకుడు కాసరోల్ల ప్రవీణ్,అలాగే రెండు రోజుల క్రితం కమలపురం గుట్ట ఆవరణలో డంపింగ్ యార్డ్ పక్కన వ్యవసాయ భూములు ఉన్నాయి.ఈ భూములకు వెళ్ళే మార్గంలో రోడ్డు పై డంపింగ్ యార్డ్ చెత్త రావడంలో రైతులు నా దృష్టికి తిసుకురావడంతో నేను మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కి ఫోన్ చేసి ఈ సమస్యను తొలగించడం జరిగింది.అలాగే గత నవరాత్రులలో కిసాన్ గల్లీలో నూతన విద్యుత్ ఫోల్స్ అమర్చడం జరిగింది.ఈ ఫోల్‌లకు విద్యుత్ బల్బులు లేక గల్లీ వాసులు ఇబ్బంది పడుతుంటే ఈ సమస్య నా దృష్టికి తిసుకురాగానే మున్సిపల్ ఇంజనీరింగ్ కు వివరించి దగ్గరుండి నూతన బల్బులు అమర్చడం జరిగింది అలాగే గల్లీలో పాడైపోయిన బల్బులు కూడ అమర్చడం జరిగింది అలాగే పాడైపోయిన బల్బులను గుర్తించి నూతన బల్బులను అమర్చడం జరిగింది.అలాగే విద్యుత్ తీగల అంటుకొని షార్ట్ సర్కిల్ అవడంతో సమస్య గురించి గల్లీ వాసులు నాకు చెప్పడంతో నేను విద్యుత్ శాఖ ఏ.ఇ కి ఫోన్ చేసి ఈ సమస్య గురించి వివరించడం జరిగింది.ఏ.ఇ స్పందించి ఈసమస్యను నివారిస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.

## గ్రామాభివృద్ధే ధ్యేయం

ప్రజాపక్షం/ముధోల్ : గ్రామాభివృద్దే తమ ధ్యేయమని మేతిరి నారాయణ హామీనిచ్చారు.ముధోల్ మండలంలోని కారెగాం గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించబడింది.దీంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో గ్రామానికి చెందిన మేతిరి నారాయణ బరిలో నిలువనున్నారు.వారికి గతంలో రాజకీయ అనుభవం లేకున్న ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా,రైతుగా పని చేస్తూ గ్రామంలోని అన్ని వర్గాల వారితో కలిసిపోయే అభ్యర్ధి.ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మేతిరి నారాయణ మాట్లాడుతూ గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లుగా గెలిచిన అభ్యర్థులు గ్రామాభివృద్ధికి కృషి చేయలేరని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధే ధ్యేయంగా అందరి సహాయంతో ముందుకు సాగుతూ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.అందరి భావాలను అర్థం చేసుకునే తనను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదం తనవెంటే ఉందని పూర్తి నమ్మకం ఉందన్నారు.అదేవిధంగా వారు సైతం నాపై చూపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తూ ఎల్లప్పుడు వారి రుణపడి ఉంటానని తెలిపారు.అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయా రంగాల వారి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికై గ్రామస్తులు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ఆకాంక్షించారు.తనపై ప్రజలు చూపిన నమ్మకం మేర రానున్న రోజుల్లో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోతూ అన్ని రంగాల సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక వసతుల కల్పన కొరత లేకుండా చేస్తానిని స్పష్టం చేశారు.

## ఆటపాటలతో అభ్యాసనం సాగించాలి : డిఇఒ



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఈద్గావ్ ను సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రాథమిక విద్యాభ్యాసం విద్యార్థుల జీవితంలో పునాది వంటిదని,ఇక్కడ నేర్చుకున్న అంశాలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలియజేశారు.కావున వేస్తాయని తెలియజేశారు.కావున విద్యార్థులు ఆటపాటలతో అభ్యసనం సాగించి,అభ్యసన ఫలితాలలో ప్రగతిని కొనసాగించాలని సూచించారు.ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా వింటూ,సృజనాత్మకంగా ఆలోచించి సాధన చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా అభ్యసన ఫలితాల ఆధారంగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలు,వర్క్ పుస్తకాలను తప్పకుండా సాధన చేయాలన్నారు.ప్రాథమిక విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించి,వారిలోని అభ్యసన ఫలితాలలో మెరుగైన సామర్థ్యాలను పెంపొందించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ(ఎఫ్.ఎల్.ఎస్) పరీక్షకు సిద్ధం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల విద్యాధికారి నాగేశ్వరరావు,ఈద్గాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజా రాణి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోహిదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే..



ప్రజాపక్షం/ముధోల్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే అని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని జ్యోతిబా పూలే చౌరస్తా వద్దనున్న పూలే వర్ధంతిని పురస్కరించుకుని వారితో పాటు సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జ్యోతి బాపూలే ఆదర్శనీయుడన్నారు.అనగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధనలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు రాహుల్,సునీల్,దిగంబర్,సచిన్,లక్ష్యదీప్(రాజు),మహేష్,సాయి కిరణ్ అవినాష్,కిరణ్,ఆదిత్య,సాయినాథ్ తదితరులున్నారు.



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మా జ్యోతి బా పూలే అని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవధ్యక్షుడు డా.ఉప్పు.కృష్ణంరాజు అన్నారు.శుక్రవారం పూలే వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో నిర్మల్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అయన సంఘం సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లాకోకన్వీనర్లుక్రతజు.అశోక్ చారి,సిరికొండ రమేష్, జింక లక్ష్మీ నారాయణ, పండారినతు, కొత్తూరి కిషన్ అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలే ఈ దేశానికి రక్షణ,విముక్తి అని బీసీ ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ అన్నారు.శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలేనే బీసీ ఎస్సీ,ఎస్టీ ల ఆరాధ్యదైవం అని,ఆయన లేకుంటే ఇప్పటికీ ఈ దేశంలో చదువు,భూమి ఏమీ ప్రజాస్వామ్యం కాకపోయేవని పేర్కొన్నారు.విద్యావంతులు నమ్మకాలు వదిలి ఆయన చెప్పిన శాస్త్రీయ మార్గంపైపు పయనించాలన్నారు.అసలైన శివాజీ మహారాజ్ చరిత్రను ఈ లోకానికి అందించిన మహాత్ముడు పూలే అనుకొనియాడారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు రామగిరి రవీందర్,సుంకరి రాజు చారి సుంకేట పోశెట్టి బర్మ చిన్నయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## భర్త దాడితో మహిళ మృతి

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా బోధన్ పరిధిలోని ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భర్త దాడి కారణంగా సుల్తానా బేగం అలియాస్ బేగం (50)అనే మహిళశుక్రవారంమృతిచెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుల్తానా బేగం, ఆమె భర్త హుస్సేన్ మధ్య గురువారం రాత్రి గొడవ జరిగింది. మద్యం మత్తులో హుస్సేన్ తన భార్య తలను గోడకు బలంగా బాదాడు. ఆమె అక్కడికక్కడే కింద పడిపోయింది. కాలనీ వాసులు ఆమెను ఇంటికి చేర్చగా, శుక్రవారం ఉదయం ఆమె మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మహిళ మృతిపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు అబ్దుల్ ఖాదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలి భర్త హుస్సేన్ ను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు ఆమె తెలిపారు.